క్లుప్తంగా

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

సదుం: మండలంలోని బట్టువారిపల్లె వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. స్థానికుల కథనం మేరకు.. అనీఫ్‌ఖాన్, నూరిష్ ఖాన్ ఓ ప్రైవేటు కంపెనీలో కూలీలుగా ఉన్నారు. వీరు సదుం నుంచి బట్టువారుపల్లెకు ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా గ్రామ సమీపంలోని మిట్ట వద్ద గుర్తు తెలియని కారు ఢీకొంది. గాయపడ్డ వీరిని 108 వాహనంలో సదుం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన అనీఫ్‌ఖాన్‌కు తిరుపతి రుయాకు రెఫర్ చేశారు.

కార్గో ఏజెన్సీలకు దరఖాస్తులు

పుంగనూరు: ఆర్టీసీ పార్సిల్(కార్గో) బుకింగ్ ఏజెన్సీలకు ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవచ్చని డీఎం సుధాకరయ్య తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చౌడేపల్లె, సోమల, సదుం, కల్లూరు మండలాల పరిధిలో ఏజెంట్లుగా నియామకానికి రూ.1000 డిపాజిట్ చెల్లించాలని పేర్కొన్నారు. ఒకొక్క పార్శిల్‌కు 15 శాతం కమీషన్ అందజేస్తారని తెలిపారు. ఆసక్తి గల వారు 83339 66949 నంబర్‌ను సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

వెబ్‌సైట్‌లో హాల్ టికెట్లు

రామకుప్పం: స్థానిక డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2023–24 విద్యా సంవత్సరానికి ఆంగ్ల మాధ్యమం ఐదవ తరగతి, ఇంటర్మీడియెట్ కోర్సుల్లో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకున్నవారు హాల్ టికెట్లను వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ప్రిన్సిపల్ మన్సూర్ అలీ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. ఏపీజీపీసీఈటీ. ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్‌సైట్‌లో హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు.

3 ఎస్‌జీటీ పోస్టుల మంజూరు

రొంపిచెర్ల: రొంపిచెర్ల మండలానికి మూడు సెకండ్ గ్రేడ్ టీచరు పోస్టులు మంజూరైనట్లు ఎంఈవో హసన్‌బాషా శనివారం తెలిపారు. చిచ్చిలివారిపల్లె, దద్దాలవారిపల్లె, బోడిపాటివారిపల్లె ప్రాథమిక పాఠశాలలకు మూడు పోస్టులు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. 1998 డీఎస్సీ అభ్యర్థులకు ప్రభుత్వం ఉద్యోగ అవకాశం కల్పించిందని తెలిపా రు.

సబ్ స్టేషన్ పనుల పరిశీలన

సదుం: మండలంలోని తాటిగుంటపాలెంలో నూతన సబ్‌స్టేషన్ నిర్మాణ పనులను జెడ్పీటీసీ సోమశేఖర్‌రెడ్డి శనివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కోటి రూపాయల వ్యయంతో సబ్‌స్టేషన్ నిర్మిస్తున్నట్లు చెప్పారు. నాయకులు గిరిధర్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ ప్రకాష్‌రెడ్డి, ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

సీమకు వన్నె తెచ్చిన రాయలు



రాయలు విగ్రహానికి పూలమాల వేస్తున్న వైవీఆర్ ట్రస్టు నిర్వాహకులు

పలమనేరు: రాయలసీమకు వన్నె తెచ్చిన శ్రీకృష్ణదేవరాయులు పాలన ఎంతో ఘనమైందని యోగి వేమారెడ్డి చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు చెంగారెడ్డి తెలిపారు. ట్రస్టు ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయులు విగ్రహానికి శనివారం దృష్టి నివారణ, కళాంశ వృద్ధి పూజలను నిర్వహించారు. చెంగారెడ్డి మాట్లాడుతూ బాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాయల వారి విగ్రహానికి నిత్య పూజలతో పాటు ఏడాది పాటు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం గొప్ప విషయమన్నారు. బాస్ నిర్వాహకుడు సుధాకర్ వైవీఆర్ ట్రస్టు సభ్యులు జయప్రకాష్ రెడ్డి, కొండారెడ్డి, డాక్టర్ బాలాజీ, అమరనాథరెడ్డి, భాస్కర్‌రెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, బలిజ సంఘ నేతలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు

పలమనేరు: మండలంలో శనివారం పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్టు ఎంఈవో లీలారాణి తెలిపారు. చివరి రోజు ఆరు పరీక్ష కేంద్రాల్లో సోషియల్ పరీక్షకు 1,327 మంది విద్యార్థులకు గానూ 1,307మంది హాజరయినట్టు తెలిపారు. క్యూఆర్ కోడ్‌తో ప్రశ్న పత్రాలను తయారు చేసి పగడ్బందీగా ప్రభుత్వం పరీక్షలను నిర్వహించిందన్నారు.

జాతర నిర్వహణకు టెండర్ల ఆహ్వానం

పలమనేరు: పట్టణంలో వచ్చేనెలలో జరగనున్న గంగమ్మ జాతర నిర్వహణకు సంబంధించి ఈనెల 30 నుంచి వచ్చేనెల 16వ తేదీ వరకు 17 రోజుల పాటు దేవాలయం వద్ద కరెంట్ సీరియల్ సెట్లు, చలువ పందిళ్లు, పూలదండలు, డెకరేషన్లకు టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు ఈవో కమలాకర్ శనివారం ఓ ప్రకట నలో తెలిపారు. తక్కువ కోట్ చేసే వారికి టెండర్ ఖరారు చేస్తామన్నారు. పూర్తి వివరాల కోసం స్థానిక దేవదాయ శాఖ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని సూచించారు.

రేపు బీటీ రోడ్లు ప్రారంభం

పలమనేరు: మున్సిపల్ పరిధిలో 13 చోట్ల కొత్తగా నిర్మించిన బీటీ, సీసీ రోడ్ల ప్రారంభోత్సవం సోమవారం ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందని మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర మురళీకృష్ణ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకటేగౌడ పాల్గొని రోడ్లను ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

అక్రమ రవాణాకు అడ్డా

ఓ వైపు గంజాయి..మరో వైపు కర్ణాటక మద్యం కుప్పాన్ని మత్తులో ముంచేస్తోంది. మూడు రాష్ట్రాల సరిహద్దుల్లో ఉన్న కుప్పం మాదక ద్రవ్యాల రవాణాకు కేంద్రంగా మారుతోంది. తమిళనాడు నుంచి గంజాయి.. కర్ణాటక నుంచి మద్యం కుప్పం మీదుగా ఇతర ప్రాంతాలకు తరలుతోంది. ఇక్కడ వివిధ ప్రాంతాల్లో స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేసుకుని జోరుగా రవాణా చేస్తున్నారు. అధికారులు దాడులు చేసి సరుకును పట్టుకుంటున్నా అక్రమ రవాణాను నియంత్రించలేకపోతున్నారు.



వారం రోజుల కిందట పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి

- కుప్పం కేంద్రంగా మాదక ద్రవ్యాల రవాణా
- తమిళనాడు నుంచి గంజాయి..
- కర్ణాటక నుంచి మద్యం రవాణా
- మూడు నెలల్లో 116 కేసులు

కుప్పం : కుప్పం పట్టణం అక్రమ రవాణాకు కేరాఫ్‌గా మారుతోంది. సమీపంలో తమిళనాడు రాష్ట్రం వేలూరు, వాణీయంబడి, కృష్ణగిరి, సేలం ప్రాంతాల నుంచి గంజాయి ఇక్కడికి చేరుతోంది. ఇక్కడ నుంచి కర్ణాటక రాష్ట్రం బెంగళూరు, కోలార్, కేజీఎఫ్, శ్రీనివాసపురం, బంగారు పేట ప్రాంతాలకు దాన్ని రవాణా చేస్తున్నారు. గంజాయి విక్రయాలు జోరుగా సాగుతోంది. ప్యాకెట్ల రూపంలో రహస్యంగా విక్రయాలు చేపడుతున్నారు. ప్రధానంగా కుప్పం పట్టణంలోని అర్బన్ కాలనీ, మెడల్ కాలనీ ప్రాంతాల్లో గంజాయి ప్యాకెట్లు విచ్చల విడిగా లభ్యమవుతోంది. ఈ ప్యాకెట్లు రూ.50 నుంచి లభిస్తుండడంతో యువకులు గంజాయికి బానిసలుగా మారుతున్నారు. ద్విచక్రవాహనాల్లో వీటి విక్రయాలు సాగుతున్నట్లు సమాచారం.

అదుపు లేని మద్యం తరలింపు

కర్ణాటక మద్యం రవాణాకు అడ్డు అదుపు ఉండడం లేదు. కుప్పం మీదుగా తమిళనాడు, ఆంధ్ర రాష్ట్రంలోని ప్రధాన నగరాలకు మద్యం తరులుతోంది. కుప్పం నియోజకవర్గ సమీపంలో కర్ణాటక మద్యం దుకాణాలు 16 ఉన్నాయి. గుడుపల్లె మండల బిసానత్తం నుంచి రామకుప్పం మండలం రాజేపేట వరకు విచ్చలవిడిగా మద్యం షాపు ఉన్నాయి. ఈ షాపుల ద్వారా రూ. లక్షల విలువ చేసే మద్యం బాక్స్‌లు కుప్పానికి చేరుకుంటున్నాయి. నియోజవర్గంలోని ప్రతి గ్రామంలో కర్ణాటక మద్యం లభిస్తోంది. ఈ వ్యాపారాన్ని కొందరు వృత్తి పెట్టుకుని సాగిస్తున్నారు. కొందరు యువకులు కర్ణాటక మద్యాన్ని కుప్పం తీసుకొచ్చేందుకు ప్రత్యేకంగా పనిచేస్తున్నారు. రాత్రి వేళల్లో బొలేరో, టాటా సుమో వాహనాల్లో కర్ణాటక షాపుల నుంచి సరుకు సేకరించి ఇక్కడ మద్యం విక్రయించే వారికి సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోంది. పట్టణం సమీపంలోని బాబు నగర్, మోడల్ కాలనీ, కొత్తపేట, మునుస్వామిపురం, పెద్దబంగారు నత్తం, కత్తిమానుపల్లెలో కర్ణాటక మద్యం కావాల్సినంత దొరుకుతోంది. చీప్ క్వార్టర్ నుంచి హైబ్రాండ్ వరకు లభిస్తోంది. గంజా యి ప్యాకెట్లను కళాశాల ప్రాంగణంలోనే విక్రయిస్తున్నట్లు సమాచారం. నియోజకవర్గంలోని నాలుగు పోలీస్ స్టేషన్లలో మూడు నెలల్లో మద్యం అక్రమ రవాణా కేసులు 116 నమోదు చేశారు. సెబ్ అధికారులు 112 కేసులు ఈ మూడు నెలల్లో నమోదు చేశారు.



సెబ్ అధికారులు సీజ్ చేసిన కర్ణాటక మద్యం

	జనవరి	ఫిబ్రవరి	మార్చి
కుప్పం	08	12	14
రామకుప్పం	06	10	13
గుడుపల్లె	04	08	11
శాంతిపురం	06	10	12
మొత్తం	24	42	50

దాడులు చేస్తూనే ఉన్నాం

కర్ణాటక మద్యం రవాణాపై నిరంతరంగా దాడులు జరుగుతున్నాయి.ఆంధ్ర, కర్ణాటక సరిహద్దులో మద్యం షాపులు ఉండడం వల్ల నియంత్రణ కష్టతరంగా మారుతోంది. నిత్యం మద్యం స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేస్తున్నాం. మద్యం, గంజాయిపై ఉక్కుపాదం మోపి అక్రమ రవాణా నియంత్రణకు చర్యలు తీసుకుంటాం. – కిషోర్ కుమార్, సెబ్ సీఐ, కుప్పంమండలం

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

పుంగనూరు: పట్టణంలోని పలు ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని ఏడూరు వద్ద ఉన్న శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని హోమాలు, పూజలు నిర్వహించారు. అలాగే శ్రీవిరూపాక్షి మారెమ్మ ఆలయంలో అమ్మవారిని పసుపు, నిమ్మకాయలతో ప్రత్యేకంగా అలంకరించి ఉదయం 9నుంచి 10–30 వరకు రాహుకాల పూజలు నిర్వహించారు. భక్తులు నెయ్యిదీపాలు వెలిగించి, చలిపిండి, పెరుగన్నంతో మొక్కులు చెల్లించుకున్నారు. తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



ప్రత్యేకాలంకారంలో లక్ష్మీనరసింహస్వామి



విశేషాలంకరణలో విరూపాక్షి మారెమ్మ

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోండి

కుప్పం: పాలిసెట్–2023 ప్రవేశ పరీక్ష రాసే అభ్యర్థులకు కుప్పం డాక్టర్ జేమ్స్‌యెన్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈనెల 17 తేదీ నుంచి ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రిన్సిపల్ జగన్నాథరావ్ తెలిపారు. పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షలకు అర్హులని పేర్కొన్నారు. మేనెల 7వ తేదీ వరకు ఉచిత శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఉచిత కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

భూసార పరీక్షలతో పంటలకు మేలు

పలమనేరు: మండలంలోని కల్లాడు రైతు భరోసా కేంద్రంలో శనివారం మండలంలోని ఆర్‌బీకే సిబ్బంది, రైతులకు భూసార పరీక్షలపై శిక్షణ ఇచ్చారు. మట్టి నమూనాలు సేకరించారు. స్థానిక వ్యవసాయశాల సహాయ సంచాలకులు అన్నపూర్ణదేవి మాట్లాడుతూ వచ్చే ఖరీఫ్ పంటల సాగు కోసం మే నెలలోపు రైతుల పొలాల్లో మట్టి నమూనాలను సేకరించాలని సూచించారు. ఫలితాలు వచ్చాక ఆ మేరకు పొలానికి సూచించిన మేర ఎరువులను వాడుకోవాలని ఆమె సూచించారు. ఏవో సంధ్య పాల్గొన్నారు.

సోమల: రైతులు పంటల సాగుకు ముందు భూసార పరీక్షలు చేయించుకుని, ఫలితాల అనుగుణంగా ఎరువుల వాడకం చేపట్టాలని ఏడీఏ శివకుమార్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ఆర్బీకేలో రైతు సలహా మండలి సమావేశం నిర్వహించారు. భూసార పరీక్షలపై శిక్షణ ఇచ్చారు. తహసీల్దార్ శ్యాంప్రసాద్ రెడ్డి, ఏఓ సుధాకర్, ఏఎంసీ మాజీ చైర్మన్ నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ సయ్యద్‌బాషా పాల్గొన్నారు.

పులిచెర్ల(కల్లూరు): భూసార పరీక్షల ఫలితాలకనుగుణంగా ఎరువులు వాడితే అధిక పంట దిగుబడులు పొందవచ్చని పుంగనూరు సహాయ వ్యవసాయ సంచాలకులుశివకుమార్ తెలిపారు. కల్లూరు ఆర్‌బీకే లో శనివారం రైతులకు భసార పరీక్షలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆర్‌బీకే సిబ్బంది పాల్గొన్నారు.



పలమనేరు: మట్టి నమూనాల సేకరణ

జగనన్న పాలనపై జనం సంతృప్తి



పుంగనూరు : సింగిరిగుంటలో పథకాలను వివరిస్తున్న ఎంపీపీ భాస్కర్‌రెడ్డి





పుంగనూరు: కరపత్రాలు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ సాజిదాబేగం,నాయకులు, ఇంటింటి ప్రచారంలో కౌన్సిలర్ కాంతమ్మ



కల్లూరు : వెంకటదాసరపల్లెలో..



చౌడేపల్లె: దేవరగుడిపల్లెలో..

పుంగనూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పారదర్శక పాలనపై జనం సంతృప్తి వ్యక్తం చేస్తూ మద్దతు ఇస్తున్నారని ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి తెలిపారు. శనివారం ఏఎంసీ మాజీ చైర్మన్ నాగరాజారెడ్డి, రాజంపేట పార్లమెంట్ ఇన్‌చార్జి రాజశేఖర్‌రెడ్డితో కలసి సింగిరిగుంట, అరవపల్లె, గోపిశెట్టిపల్లె గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అలాగే మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, రాయలసీమ జిల్లాల మైనారిటీ సెల్ ఇన్‌చార్జ్ ఫకృద్దిన్‌షరీఫ్, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము ఆధ్వర్యంలో కౌన్సిలర్లు కొండవీటి కాంతమ్మ, అర్షద్‌అలి, కిజర్‌ఖాన్, సాజిదాబేగం, రెడ్డెమ్మ, ఆదిలక్ష్మీ, నూర్జహాన్, త్యాగరాజు, భారతి, జయభారతి, జెపి.యాదవ్, నరసింహులు, మమత ఆయా వార్డులలో కరపత్రాలు పంపిణీ చేసి, స్టిక్కర్లు అంటించారు.

రామకుప్పం: మండల పరిధిలో జగనన్న నువ్వే మా నమ్మకం కార్యక్రమం జోరందుకుంది. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి ఆధ్వర్యంలో కెంచనబళ్ల, మణీంద్రం, రామకుప్పం, బందార్లపల్లె, 89 పెద్దూరు, విజలాపురం, ఉన్సిగానిపల్లి తదితర పంచాయతీల పరిధిలో నిర్వహించారు.

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని వెంకట దాసరపల్లె పంచాయతీలో జగ నన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం జరిగింది. నాయకులు నాదమునిరెడ్డి, దామోదర్, ద్వారక, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దపంజాణి: మండలంలోని పలు సచివాలయాల పరిధిలో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం శనివారం జోరుగా సాగింది. కమ్మపాళ్యం సచివాలయ పరిధిలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి సుహేబ్, ఎంపీటీసీ సరస్వతీ గుర్నాథరెడ్డి ఆధ్వర్యంలో పథకాల లబ్ధిని వివరించారు. ప్రభుత్వ పనితీరుపై అభిప్రాయాలను నమోదు చేసుకున్నారు.

చౌడేపల్లె: పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న ఎస్సార్‌సీపీ మరోసారి అధికారంలోకి వచ్చేలా అండగా ఉందామని వైస్‌ఎంపీపీ సుధాకర్ రెడ్డి కోరారు. శనివారం పందిళ్లపల్లెలో జగనన్నే మా భవిష్యత్తు, మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరించారు. సింగిల్‌విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి, సర్పంచ్ కదిరప్ప, ఉపసర్పంచ్ గణేష్‌కుమార్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

సోమల: ప్రభుత్వం కుల,మత పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని వైస్ ఎంపీపీ ప్రభాకర, జేసీఎస్ మండల కన్వీనర్ మంజునాథ అన్నారు. శనివారం సోమల మఠంగొల్లపల్లె పంచాయతీలో సర్పంచ్ రాజేశ్వరితో కలిసి జగనన్నే మా భవిష్యత్తు, మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఉప్పరపల్లెలో గంగాధరం ,కందూరులో ఎంపీపీ ఈశ్వరయ్య, నంజంపేటలో వెంకటరెడ్డి, పొదలగుంటపల్లెలో నాగభూషణం రెడ్డి, జయరాం ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి శీలంభాస్కర్, వరదం రమణ, శ్రీరాములు, పీఎల్‌ఆర్ రాజారెడ్డి, ఐలా సూరి, బగ్గిడి నాగరాజ, సరస్వతమ్మ, వెంకటరమణ, కోదండరాజు పాల్గొన్నారు.

సదుం: మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు శనివారం జగనన్నే మా భవిష్యత్తు, మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అభిప్రాయాలను నమోదు చేసుకున్నారు. కరపత్రాలను పంచారు.



రామకుప్పం: ఎద్దులగట్టులో కరపత్రాల పంపిణీ



సదుం: రెడ్డివారిపల్లెలో..



పెద్దపంజాణి : గుడిపల్లెలో నేతల ప్రచారం

హామీలు నెరవేర్చిన ఘనత జగనన్నదే



సంక్షేమ బావుటా బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

- బాబు హయాంలో హామీల ఊసే లేదు
- గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే వెంకటేగౌడ

గంగవరం: ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ తెలిపారు. గడిచిన నాలుగేళ్లలో రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ మేలు జరిగిందనేందుకు గడప గడపకు మన ప్రభుత్వానికి లభిస్తున్న ప్రజాదరణే నిదర్శనమని పేర్కొన్నారు. శనివారం మండలంలోని మామడుగు సచివాలయ పరిధిలోని మామడుగు, కోటగురివేపల్లె, అప్పిశెట్టిపల్లె, చెన్నారెడ్డిపల్లె, కంచిరెడ్డిపల్లె గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అన్ని గ్రామాల్లో ఎమ్మెల్యేకు ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ప్రతి ఇంటికీ వెళ్లి నాలుగేళ్ల పాలనలో ఒక్కో ఇంటికి వివిధ పథకాల కింద ఎంతెంత లబ్ధి చేకూరిందో వివరించి సంక్షేమ బావుటా బుక్‌లెట్‌ను అందజేశారు. ఇచ్చిన హామీలను వంద శాతం నెరవేర్చారు కాబట్టే ప్రతి ప్రతి గుండెలో సీఎం జగనన్న కొలువై ఉన్నారని తెలిపారు. 2014 ఎన్నికల్లో అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఒక్కటి కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. స్థానిక సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఏఎంసీ చైర్మన్ హేమంత్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల పార్టీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఎంపీపీ వెంకటరమణ, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, జెడ్పీటీసీ సభ్యురాలు పార్వతి, సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు సుమిత్రమ్మ, నాయకులు చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, చలపతిరెడ్డి, గిరిరాజారెడ్డి, వినోద్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శీనప్ప, దాముురెడ్డి, నరసింహారెడ్డి, తహసిల్దార్ అమర్నాథ్, ఎంపీడీవో శివ ప్రసాద్, పలు శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆర్‌బీకే భవనం ప్రారంభం

మామడుగులో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం శిలాఫలకాన్ని ఆవిష్కరించి, భవనాన్ని రిబ్బన్ కట్ చేసి ఎమ్మెల్యే వెంకటేగౌడ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ ప్రభుత్వం నాడు–నేడు కింద ప్రభుత్వ బడుల దిశను మార్చిందని, అమ్మఒడితో చదువుల వరాలు కురిపించడమే కాకుండా ఆసరా, చేయూతతో భరోసా ఇచ్చినట్లు తెలిపారు. జగనన్న కాలనీలతో ఏకంగా గ్రామాలనే నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంతటి గొప్ప కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వంపై, ప్రజలకు చేస్తున్న మంచిని చూసి ఓర్వలేక ఎల్లో మీడియా అవాస్తవ ఆరోపణలు చేస్తోందని మండిపడ్డారు. ఎవరెన్ని కుయుక్తులు పన్నినా ప్రజల గుండెల్లో కొలువు కట్టుకున్న జగనన్న స్థానాన్ని చెరపడం సాధ్యం కాదన్నారు.

చర్చి మూసివేత నిర్ణయంపై నిరసన

పలమనేరు: ఎంతో ప్రాశస్త్యం కలిగి..160 ఏళ్ల చరిత్ర ఉన్న పలమనేరు సీఎస్ఐ చర్చిని మూసివేయాలనే నిర్ణయం తగదని పట్టణానికి చెందిన పలువురు క్రైస్తవులు శనివారం చర్చి వద్ద నిరసన తెలిపారు. బిషప్ నిర్ణయానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వారు మాట్లాడుతూ ఇటీవల గుడియాత్తం రోడ్డులో కొత్త చర్చిని నిర్మించారన్నారు. దీంతో పాత చర్చిని మూసివేసి అన్యాక్రాంతం చేయాలని కొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కొందరు చర్చి పెద్దలమని చెప్పుకుంటూ వేలూరు డయాసీస్ బిషప్ శర్మానిత్యానందను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. గతంలో ఏసీబీ కేసులో ఇరుక్కున్న ఓ అధికారి ఈ వ్యవహారంలో కీలకంగా ఉంటూ చర్చి స్థలాన్ని విక్రయించేలా పథకం పన్నుతున్నారని తెలిపారు. చర్చిని మూసేయాలనే ఉద్దేశంతో కమిటీ మీటింగ్ నిర్వహించకపోవడం, సభ్యుల రాజీనామాల వ్యవహారాలను సాకుగా చూపడం ఈ పథకంలో భాగమేనన్నారు. ఏకపక్షంగా మాట్లాడుతున్న బిషప్ ఇప్పటికైనా పాత చర్చిని భక్తుల కోరిక మేరకు నిర్వహించాలని కోరారు. చర్చి బాగోగులకు సైతం తాము అండగా ఉంటామని తెలిపారు. ఈ నిరసనలో రాజ్‌కుమార్, ప్రమీల, జోన్స్, డేవిడ్, కిరణ్, సునీల్, విన్సన్, మేరీమమత, నీలిమ తదితరులు పాల్గొన్నారు.



చర్చి వద్ద నిరసన తెలుపుతున్న క్రైస్తవులు

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



పలమనేరు: జాగ్రత్తలపై ఫైర్ సిబ్బంది విన్యాసాలు



పుంగనూరు: అవగాహన కల్పిస్తున్న ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు

పలమనేరు: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా స్థానిక ఫైర్ అధికారులు, సిబ్బంది పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు, చర్చివీధిలో శనివారం అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. అగ్నిప్రమాదం సంభవించినప్పుడు వర్షం కురిసేలా నీటిని వెదజల్లి మంటలను ఆర్పే విన్యాసాలను ప్రదర్శించారు. అనంతరం అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల కరపత్రాలను పంపిణీ చేశారు. ఫైర్ ఆఫీసర్ మనోహరన్, సిబ్బంది పాల్గొన్నారు.

పుంగనూరు: అగ్ని ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు తెలిపారు. శనివారం ఆయన పట్టణంలోని పెట్రోల్ బంకుల వద్ద అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. సుబ్బరాజు మాట్లాడుతూ పెట్రోల్ బంకుల వద్ద బీడీ, సిగరేట్లు, సెల్‌ఫోన్లతో మాట్లాడడం పూర్తిగా నిషేధించాలన్నారు. బంకుల్లో ఇసుక, ఆక్సిజన్ సిలిండర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రమాదాలు సంభవించిన సమయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ప్రమాదాలు నివారణ విన్యాసాలను ప్రదర్శించారు.

మహాభారత ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్ఐ మునస్వామి, నాయకులు

శాంతిపురం: కర్లగట్టలోని శ్రీద్రౌపదీ సమేత ధర్మరాజులస్వామి వారి ఆలయ మహాభారత ఉత్సవాల పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. రాళ్లబూదు గూరులోని పోలీస్ స్టేషన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఐ మునస్వామి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, నాయకులు సంపంగి, రామచంద్ర, సోము పాల్గొన్నారు. ఈ నెల 28 వరకు జరిగే ఉత్సవాల్లో భక్తులు, వన్నెకుల క్షత్రియ కులస్తులు పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావాలని కోరారు.

పాలిసెట్‌కు కోచింగ్

పలమనేరు: పట్టణ సమీపంలోని ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ కళాశాలలో ఏపీ పాలిసెట్ ప్రవేశ పరీక్షకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు ప్రిన్సిపాల్ మహమ్మూద్ తెలిపారు. ఈనెల 17 నుంచి శిక్షణ ప్రారంభించనున్నట్టు పేర్కొన్నారు. మే పదిన జరిగే ఎంట్రెన్స్‌లో పాల్గొనే అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.